Rally on “Plastic Eradication”

Organised by: National Service Scheme

27th September, 2019

## NEWSPAPER CLIPPINGS



# ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్ శూన్యం

▸ కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీనివాస్ ▸ విద్యార్థుల ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీనివాస్

**వన్‌టౌన్, సెప్టెంబరు 27:** ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్ తరాలకు శూన్యమే మిగులుతుందని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్ తెలిపారు. కేబీఎన్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేటీ రోడ్డులో శుక్రవారం ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం అధికమవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దుష్పరిణామాలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ప్రధానంగా పర్యావరణం పూర్తిగా దెబ్బతింటోందన్నారు. ఆయా రుతువులు సైతం క్రమం తప్పాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, వీటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ వి.నారాయణరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాలను సైతం కలుషితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, విభాగాధిపతి పి.సంధ్యశ్రీ, జె.పాండురంగారావు, పవన్‌కుమార్, సాగరిక, హేమచంద్రరావు, ఎం.సాంబశివరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sat, 28 September 2019
https://epaper.andhrajyothy.com/c/44094429



ఈనాడు
epaper.eenadu.net

# ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్తు శూన్యం

ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్తు తరాలకు శూన్యమే మిగులుతుందని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ అన్నారు. కేబీఎన్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం అధికం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా అనేక చెడు పరిణామాలు ఉత్పన్నమవుతున్నాయని, పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహనతోనే ప్లాస్టిక్‌ను దూరం చేయవచ్చని చెప్పారు. ఆ దిశగా విద్యార్థులు చైతన్యవంతులు కావాలని పిలుపు నిచ్చారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పలు వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీ.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, సంధ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

Date : 28/09/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 02



# ప్లాస్టిక్ వాడకంతో భవిష్యత్ వినాశనం

**వన్‌టౌన్:** ప్లాస్టిక్ వాడకంతో భవిష్యత్ తరాల జీవనం నాశనం కానుందని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ర్యాలీని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం అధికమవ్వడం యావత్ ప్రపంచ వ్యాప్తంగా అనేక దుష్పరిణామాలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ప్రధానంగా పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ఆయా రుతువులు సైతం క్రమం తప్పాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. వీటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. వాతావరణ కాలుష్యానికి ప్లాస్టిక్ వినియోగం అత్యంత ప్రధానమైన కారణమవుతుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సైతం సముద్రాలను తీవ్రంగా కలుషితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగంతో జీవపరిణామం సైతం దెబ్బతింటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, విభాగాధిపతి డాక్టర్ పి.సంధ్యశ్రీ, ఎన్ఎస్ఎస్ పీఓలు జే.పాండురంగారావు, పవన్‌కుమార్, సాగరిక, ఫిజికల్ డైరెక్టర్స్ డి.హేమచంద్రరావు, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ ర్యాలీ చేపట్టిన విద్యార్థులు

సాక్షి Sat, 28 September 2019
https://epaper.sakshi.com/c/44096889

# <u>Report</u>

A Rally was conducted by the NSS Units of KBN College to eradicate the plastic usage on 27-09-2019. Speaking on this occasion Secretary and Correspondent, KBN College Sri T. Srinivasu said that with the use of plastic, the lives of future generations will be destroyed. Usage of plastic has caused many adverse effects all over the world, the environment is completely damaged. In this aspect students need to raise awareness in the society. Principal Dr. V. Narayanarao reminded that the environmental conservation is the responsibility of everyone. He also said that the use of plastic is the most important cause of atmospheric pollution. He also expressed his concern that plastic wastes are also polluting the oceans. Vice Principal Sri E. Vara Prasad, Physical directors Sri D. Hemachandra Rao and Sri M. Sambasivarao attended the programme. The programme was organised by the NSS Programme Officers Sri J. Pandu Ranga Rao, Smt. B. Sagarika and Sri D. Pavan Kumar.